కర్నూలు । నంద్యాల
వార్త
5 ఆగస్టు, 2024 సోమవారం పేజీలు 4

## శ్రీశైలం నుండి సాగర్‌కు కొనసాగుతున్న నీటివిడుదల



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతవార్త**
శ్రీశైలం రిజర్వాయర్ నుండి దిగువ సాగర్‌కు నీటి విడుదల కొనసాగుతుంది. డా ్యంలో గరిష్టస్థాయి నీటినిల్వలు ఉంచు కుంటునే మిగులు నీటిని విడుదల చేయడం జరుగుతుంది జలశయం ఇంజనీర్లు. ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం 10 రెడి యల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్క క్రస్ట్‌గేటు 15 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 3,69,250 క్యూసెక్యూల నీటిని, కుడిగట్టు విద్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 23,146 క్యూసెక్కుల నీరు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎగువ పరివాహ ప్రాంత ్మైన జూరాల గేట్ల ద్వారా 2,42,628 క్యూస్యెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి గుండా 20,824 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,37,039 క్యూసెక్కుల నీరు, మొత్తం శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా 4,00,491 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో గా వచ్చిచేరుతుంది. కాగా ఆదివారం సాయంత్రం 3గంటలకు డ్యాం నీటిమట్టం 882.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 203.8909 టియంసిలుగా నమొదు అయింది.

### పేకాట మట్కాను తలపించే రీతిలో..

# నెంబరింగ్ ఆట..!

**- రోజుకు లక్షల్లో చేతులు మార్పిడి**
**- పోలీసు స్టేషన్‌కు కూతవేట దూరంలో ఆట**

**నందికొట్కూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఒకప్పుడు పేకాట మట్కా అంటే ఎవరికి తెలియ కుండా రహస్యంగా జరిగేది. అయితే ఇటీవలే నందికొట్కూరులో పేకాట, మట్కాను తలపించే రీతిలో రోజుకు లక్షలో చేతులు మారుతున్న నెంబరింగ్ ఆట జోరుగాసాగుతున్నది. అదెక్కడో కాదు కె.జి.రోడ్డుపై పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో జరుగుతున్న పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కె.జి.రోడ్డుపై ఉన్న ప్రముఖ కాంప్లెక్స్ వద్ద నుండి కొత్తబస్టాండు వరకు ఈ ఆట నిర్వహిస్తున్నారు. ఇద్దరు, నలుగురు, అయిదురు చోప్పున గ్రూపులుగా ఏర్పడి రోడ్డపై వెళ్ళే వాహానాల నెంబర్లపై ఆట జరుగుతుంది. ఒకొక్కరు ఒక నెంబర్ నిర్ణయించుకొని గ్రూపులో ఎవరికి ముందు 10 నెంబర్లు వస్తే వారికి డబ్బు దక్కు తుంది. ఉదయం ఆరు గంటల నుండి రాత్రి వరకు నిరాటకంగా గ్రూపులు గుంపులు గుంపులుగా రోడ్డుపై వేళ్ళే వాహానాల నెంబర్ల కోసం రోడ్డుపై నిలబడడంతో ద్విచక్ర వాహానాదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. నిత్యం పోలీసులు, హోంగార్డులు విధి నిర్వహాణలో ఉన్న ఆటాడే వారిపై దృష్టి పెట్టడంలేదని దీంతో నెంబరింగ్ ఆట మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్టుగా ఉందని అనుకొంటున్నారు. ఈ మధ్య కాలంలో ఈ ఆట నంద్యాల రోడ్డు, పగిడ్యాల రోడ్డుకు





సైతం పాకినట్లుగా తెలిసింది. రోజుకు కనీసం రెండు లక్షల వరకు చేతులు మారుతున్నాయని దుకాణాల దారులు చర్చించుకుంటున్నారు. ఈ ఆట వలన ఎంతో మంది అప్పుల పాలై కుటుంబాలు చిన్నాభిన్నమై పోయాయని తెలిసింది. ఎవరికి ఎలాంటి అనుమానం జరుగుతున్న ఈ నెంబరింగ్ ఆటపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం వుందని పలువురు తెలిపారు.

# శ్రీశైలం నక్షత్రవనం పనుల్లో.. నాణ్యతకు తూట్లు...!

**: అసంపూర్తి పనులకు గుత్తేదారునికి కోటి ముప్పై లక్షలు చెల్లింపులు..**
**: శ్రీశైలం ఇంజనీరింగు అధికారుల తీరు..!**

**శివ, శివా శ్రీశైల మల్లన్న.. ఇద్దేక్కడి చోద్యం స్వామి..! కంచే చేను మేస్తున్నట్లేనా.. స్వామి.. శ్రీశైల మల్లన్న సోమ్ములో వాటాల పర్వమా స్వామి...? నీ చెంత విధులను నిర్వర్తిస్తునే సందు దొరికితే.. అప్పనంగా స్వాహ చేయడమేనా స్వామి..? శ్రీశైల మల్లన్న క్షేత్రాభివృద్ధి పనుల్లో బాగస్వాములు అయ్యే ఇంజనీరింగ్ అధికారులు కొందరు మశిపూసి మారుడగాయ చేసినట్లుగానే పనుల పూర్తి అయ్యాయనే రికార్డులు పూర్తి చేయడం ఎంత వరకు సబబు స్వామి..!?**







**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు, 04, ప్రబాతవార్త**
మేము మా పనులు అంతా కరేక్టుగా ఉంటాయనే ఊకదంపుడు ఉపన్యాసాలు చేప్పే కొందరు ఇంజనీర్లు ఉన్నంత సేపు పనుల్లో నాణ్యతకు తూట్లు పడుతున్నాట్లేనా స్వామి...? ఇక ఎముంది కొందరు ఇంజనీరు అయ్యావార్లు పనుల నాణ్యతలను గాలికి వదిలేసి గుత్తేదారులకు సోమ్ముచేసే విధంగా వ్యవహరిస్తూ తమ పర్సే ంటిజిలు తాము లోలోపల సర్దుకుంటున్నారా స్వామి...? ఇక వారి సంగతి మీరే తేల్చండి స్వామి. అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహపుణ్యక్షేత్రం నక్షత్రవనం పనుల్లో ఇంజనీరింగ్ అదికారులు కొందరు నాణ్యతకు తూట్లు పోడిచి, అసంపూర్తి పనులకు కోటి మూప్పై లక్షల బిల్లును అప్పనంగా గుత్తేదారునికి ముట్టజేప్పిన వైనం వెలుగు చూసింది. ఇదేనా శ్రీశైలం ఇంజనీరింగు కొందరి అధికారుల తీరు. అబివృద్ధి పనులను పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాల్సిన ఇంజనీరింగు అధికారులు పైపై మెరుగులతో పనులు గుత్తేదారులు చేసిన వాటిని అంటిముట్టనట్లు...మమా... అనిపించడం వెనుక అంతర్యం ఏమిటిన్నది ప్రశ్నర్ధాకంగా ఉంది. ఈ నక్షత్రవనం నాణ్యత లోపించడంలో బాధ్యులు ఎవరు...? మల్లన్న సోమ్ము అసంపూర్తి పనులు, నాణ్యతకు తూట్లు పోడచిన గుత్తేదారులకు అప్పగించడమేనా ఇంజనీర్లు భాధ్యత. ఆ మల్లన్న సోమ్ముకు భద్రత, బరోసా, భాధ్యత తీసుకోవ ాల్సిన వారే అధికాస్త మరచి వ్యవహరించడం ఎంత వరకు సబబు అంటున్నారు మల్లన్న భక్తులు. శ్రీశైలక్షేత్రంలో ఔటర్‌రింగు రోడ్డు ప్రాంతంలో భక్తుల విడిది సముదాయం గణేష్ సదనం సమీపంలో నక్షత్రవనం ఏర్పాటుకు గత ఈఓల హయంలో రూపకల్పన చేయడం జరిగింది. ఈక్రమంలోనే నక్షత్రవనం పనులకు దేవస్థానం నుండి గుత్తేదారుల నుండి టెండర్లు పిలవడం జరిగింది. ఈ నేపధ్యాంలోనే పలువురు గుత్తేదారులు పనులను దకి ్కంచుకునేందుకు ముందుకు వచ్చారు. వారిలో గుంటూరు చెందిన ధరణి ఎంటర్‌ప్రైజెస్ వారు కోటి ముప్పై లక్షల వ్యయంతో పనులను నిర్వహించేందుకు దక్కించుకున్నారు. తదుపరి గత ఏడాది జనవరి మాసంలో గుత్తేదారుడు దేవదాయశాఖ కమీషనర్ ద్వారా పనులను నిర్వహించేందుకు అనుమతులు తెచ్చుకున్నాడు. తదుపరి నెలన్నర రోజుల తరువాత అగ్రిమెంటు కుదుర్చుకున్నాడు. 9 నెలల కాలంలో గుత్తేదారుడు పనులను పూర్తి చేసేందుకు అగ్రిమెంటు ప్రకారం సమ్మతం తెలిపాడు. సప్తరుషుల, నవగ్రహవనం పనులు చేసేందుకు సన్నద్ధం అయ్యాడు. ఈ పనుల పర్యవేక్షణ ఇంజనీరింగు అధికారుల తీరు కొట్టోచ్చినట్లుంది. గుత్తేదారుడు చేసిన పనులు నాణ్యతకు బీటలు పారె విధంగా కళ్లకు కట్టినట్లు అగపడుచున్నాయి. పనులను సంపూర్ణంగా గుత్తేదారుడు పూర్తి చేయకపోయినా ఇంజనీరింగు అధికారులు మాత్రం బిల్లు చెల్లింపులో మాత్రం అలస్యం చేయకుండా అప్పనంగా ముట్ట చేప్పడంలో లోగుట్టు మంత్రం ఏమిటన్నది వెలుగు చూడాల్సి ఉంది. పనుల పర్యవేక్షణ చూస్తే ఎక్కడి పనులు అక్కడే అన్నట్లుగా ఇంజనీర్లును వెక్కిరిస్తున్నాయి. బిల్లుల చెల్లింపుల్లో ఇంజనీర్లు వాటాలు ఎంతేంత అన్నది అ శ్రీశైల మల్లన్న నిగ్గు తెల్చాల్సి ఉంది. శ్రీశైలక్షేత్రంలో జరిగిన నక్షత్రవనం పనుల్లోని నాణ్యత ప్రమాణాలను దేవదాయశాఖ ఉన్నాతాధికారలు ఆదేశాలతో ప్రధాన కార్యలయం నుండి క్యాలిటి ఆండ్ కంట్రోల్ అధికారులు వచ్చి పర్యవేక్షిస్తే వాస్తవాలు నిగ్గుతెలుతాయి. అదే విధంగా బిల్లుల చెల్లింపులో అక్రమాలు ఏమైన జరిగిఉంటే విజిలేన్స్ అధికారులు జరిగిన పనులను, రికార్డులను పరిశీలిస్తే లోగుట్టు విషాయాలు బయటకు వచ్చే అవకాశాలు లేకపోలేదు.

**ఈఓ పెద్దిరాజు వివరణ:**



శ్రీశైలదేవస్థానంలో జరిగిన నక్షత్రవనం పనుల విషయంపై ప్రభాతవార్త ఈఓ డి.పెద్దిరాజును వివరణ కొరగా శ్రీశైల క్షేత్రంలో నక్షత్రవనం, నవగ్రహవనం, రాశివనం దానికి సంబందించి పనులు చెయడం జరుగుతుందని అన్నారు. పనుల నాణ్యతల్లో క్వాలీటి కంట్రోలు ద్వారా కూడా తనీఖీలు చెయించడం జరుగుతుందని తెలిపారు. 1కోటి 30 లక్షల రూపాయాల వ్యయంతో పనులు చెయడం జరిగిందని పనులు కూడా పూర్తి అయినట్లు తెలిపారు. పనులకు సంబందించి కొంత పేమొంటు చెయడం జరిగిందని చెప్పారు. మరోమారు తనీఖీలు చేయించడం జరుగుతుందని తెలిపారు. కాంపౌండ్ వాలు పనులు ఇంకా జరుగుతు న్నాయని పేర్కన్నారు.



# సర్వం శుభకరం.. శ్రావణం..!

**- నెలలో దాదాపు అన్ని రోజులు పండుగలే..**
**- మహిళలకు అత్యంత విశేషమైన మాసం..**
**- నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం..**

**"అనేక విశేషాలు, వ్రతాలతో కూడిన సంవత్సరంలోని పన్నెండు నెలల్లోకెల్లా ప్రత్యేకమైన నెలగా నిలిచేది 'శ్రావణమాసం'.. శ్రావణం అంటే కేవలం ఏదో ఒక తెలుగు నెల మాత్రమే కాదు..అనేక పర్వదినాల సమాహారం.. ఇంటి ముంగిట రంగువళ్లులు, గుమ్మానికి పచ్చగా వేలాడే మామిడి తోరణాలు, శుభకరమైన పసుపు పాదాలతో సాక్షాత్తు మహాలక్ష్మి దేవిని తలపించే గృహిణులు, పేరంటాల పిలుపులు, ముత్తయిదువలకు వాయనాల సందళ్లు, అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేసే రంగురంగుల రాఖీలు, ఉట్టి కొట్టడానికి మగవారు ఉత్సాహంగా ఉరకలేస్తుంటే వారిని ఆట పట్టించే ఆడపడుచులు, తమ సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు కాపాడమని గృహిణులు చేసే మంగళగౌరి వ్రతాలు, అప్పడే అత్తవారింట్లో అడుగుపెట్టిన కొత్త కోడలు భక్తి శ్రద్ధలతో ఆచరించే వరలక్ష్మి వ్రతం, ప్రతి రోజు ఏదో ఒక పండుగ సందర్భంగా భక్తులతో కళకళలాగే దేవాలయాలు ఇలా ఒకటేమిటి అనేక విశేషాలు ఈ శ్రావణ మాసంలో ఉన్నాయి"..**

**కోసిగి, ఆగస్టు 4, ప్రభాతవార్త**
శ్రావణమాసం మహిళలకు ఎంతో విశేషమైన కాలం..ఆషాడమాసంలో స్థబ్దతగా ఉన్న తెలుగు లోగిళ్లు శ్రావణమాసం ప్రారంభం కాగానే కొత్త కళను సంతరించుకుంటాయి..ఆషాడమాసంలో చివరి రోజైన అమావాస్య చుక్కల అమావాస్య.. ఇక సోమవారం నుండి శ్రావణమాసం ప్రారంభం కానుంది.. ఈసారి శ్రావణమాసం శివ పూజలకు ఎంతో పవిత్రమైన సోమవారంతో ప్రారంభం కావటం కూడా విశేషమే..

**నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం:**
ఎన్నో పర్వదినాలు, వ్రతాలకు ఆలవాలమైన శ్రావణమాసం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ప్రతి నెల పౌర్ణమి రోజున చంద్రుడు ఏ నక్షత్రానికి దగ్గరగా ఉంటే ఆ నక్షత్రం పేరుతో ఆ నెలను పిలుస్తారు..అదే విధంగా ఈ నెలలో చంద్రుడు పౌర్ణమి రోజున శ్రవణా నక్షత్రానికి దగ్గరగా ఉంటాడు కావునే దీన్ని శ్రావణమాసంగా పిలుస్తారని వేద పండితులు తెలుపుతున్నారు..అంతేకాక శ్రవణా నక్షత్రం శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం కూడా. దీంతో ఈ శ్రావణమాసం అటు శ్రీమన్నారాయణునికి కూడా ఎంతో ప్రీతిపాత్రమైన నెల..ఇక శ్రావణమాసం అనగానే గుర్తుకు వచ్చేది మహిళలు ఆచరించే వ్రతాలు.. ఈ శ్రావణమాసంలో ప్రతి మంగళవారం రోజున మహిళలు 'మంగళగౌరి' వ్రతం ఆచరిస్తారు. ఈ నెలలో 6, 13, 20, 27 తేదీలలో ఈ మంగళగౌరీ వ్రతం చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు ప్రత్యేకంగా 'వరలక్ష్మి' వ్రతం ఆచరిస్తారు..దీంతో ఈ నెల 16వ తేది శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతం చేయాలి. ఈ వరలక్ష్మి వ్రతానికి ప్రత్యేకంగా అమ్మవారి రూపాన్ని ప్రతి ఇంట్లో మహిళలు తయారు చేస్తారు. ప్రత్యేకంగా రూపొందించబడిన వరలక్ష్మి వ్రత విధానంతో ఆ రోజున అమ్మవారి వ్రతాన్ని చేయటం, ముత్తయిదువులకు వాయనాలు ఇస్తారు..

2లో

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది..!



**- టిడిపి నాయకుల హత్యారాజకీయాలకు చరమగీతం పాడండి..**
**- లేకుంటే తాము తగ్గేదిలేదని పేర్కొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి**

**నంద్యాల, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధిః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుసో ్తందని హత్యారాజకీయాలకు టిడిపి నాయకులు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని లేని పక్షంలో తాము కూడ తిరగబడతామని తగ్గేదిలేదని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తేల్చి చెప్పారు. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత నంద్యాల జిల్లా మహానంది మండడలం సీతారామాపురం గ్రామంలో వైసీపీకి చెందిన నేత పసుపులేటి పెద్ద సుబ్బరాయుడు అలియాస్ పెద్దన్న అనే వృద్ధున్ని టిడిపి నేతలు శ్రీనివాసరెడ్డి, అతని అనుచరులు 30 మంది పాల్గొని కర్రలతో, రాళ్ళతో అతిదారణంగా గ్రామంలో హత్యగావించడం జరిగింది. ఈఘటనకు సంబంధించి మాజీ ఎమ్మెలే ్య శిల్పా చక్రపాణిరెడ్డి, వైసీపీ జిల్లా అద్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వైసీపీ నాయకులకు కార్యకర్తలకు తాము వెళ్లవేళల వెన్నంటి ఉంటామని భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం కల్పించారు. ఇకనైనా రెడ్ బుక్ రాజ్యాంగానికి స్వస్థి పలకాలని గ్రామాల్లో ప్రశాంతవాతావరణం నెలకొల్పెందుకు టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి తదితర నాయకులు హాజర య్యారు. ఈసందర్భంగా శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలో చేపట్టిన కాలంలో హత్యా రాజకీయాలకు తావులేకుండా గ్రామాలోల ప్రశాంతవాతావరణం నెలకొందన్నారు. నేడు టిడిపి కూటమి ప్రభుత ్ంలో రెడ్‌బుక్ రాజ్యాంగం హతా ్యరాజకీయాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఏవరైనా ఓడివారు ఇటువంటి ఘటనలకు పాల్పడే అవకాశం ఉందని ఇందుకు భిన్నంగా గెలిచిన టిడిపి నాయకులు తమ వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై హత్యలకు, దౌర్జన్యాలకు దాడులకు పాల్పడడం దారుణంగా ఉందన్నారు. మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో వైసీపీ నేత పెద్ద సుబ్బరాయుడును గ్రామంలోని టిడిపి నాయకుడు శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి అతని అనుచరులు అత్యంత దారుణంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి హత్యారాజకీయాలకు స్వస్థిపలకకుంటే తాము తిరగబడాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రంలో దాడులు, హత్యఘటనలు జరగవని చెప్పడం జరిగిందని ఇవి అసత్యపు ప్రకటనలు మాత్రమేనని తెలుసో ్తందన్నారు. ఈఘటనలకు కారకులు స్థానిక ఎమ్మెల్యే నా, లేక చంద్రబాబు నాయుడా? లేక లోకేష్ అని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద సుబ్బారెడ్డి హత్యలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డిపై 59 కేసులు ఉన్నాయని భూ కబ్జాలు, స్థలాలను కబ్జాచేసి ప్యాక్టరీలు కట్టడం, గోడౌన్‌లు కట్టడం, ప్లాట్లు వేయడం వంటి అనేక చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారని అరోపించారు. ఈహత్యా రాజకీయాలతో గ్రామాల్లో ప్రజలకు మనశా ంతిలేకుండా భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన ్మోహన్‌రెడ్డి నాయకత్తంలో తమ నాయకులను, కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తమదని ధైర్యంగా ఉండాలని వెళ్లవేళల వెన్నంటి ఉంటామని భరోసా కల్పించారు. గ్రామంలో జయనారపురెడ్డి అనే వైసీపా నాయకున్ని హత్యచేసేందుకు శ్రీనివాసరెడ్డి, అతని అనుచరులు ప్రయత్నించారని, పెద్ద సుబ్బారెడ్డి హత ్యచేశారని మరో హత్యజరగకుండా కాపాడాలని రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆదుకుంటామని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారన్నారు. సీతారామపురంలో జరిగిన హత్యఘటన పోలీసుల సమక్షంలో పోలీసుల సాక్షిగా జరగడం అత్యంత దారుణమన్నారు. పోలీసును ఈఘటనలో కొట్టినట్లు తెలిసిందనా ్నరు. ఇటువంటి హత్యారాజకీయాలకు ఇకనైనా స ్వస్థిపలకాల న్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీతారామపురంలో జరిగిన దారుణ హత్యను తీ ్రవంగా ఖండిస్తున్నామన్నారు. టిడిపి నాయకులకు ఒక్కడే చెబుతున్నానని ఈరోజు పరిస్థితులు రేపు ఉండవని రాజకీయాలు శాశ్వతం కావని అధికారం శాశ్వతం కాదని తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేసేందుకు పనిచేయాలని హత్యారాజకీయాలు తగవన్నారు. తమ కుటుంబం ప్యాక్షన్ రాజకీయాలకు స్వస్థిపలికి ప్రజలకు సేవలు అందిస్తున్నామ న్నారు. చట్టపరంగా చర్యలు తీసుకోవాలనే కానీ హత్యారాజకీయాలు ప్రొత్సహించరాదన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి హత్యఘటనను స్పందిస్తు టిడిపి హత్యా సంస్కృతికి ఫ్యాక్షన్ రాజకీయాలకు చరమగీతం పాడాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు సీతారామాపురం గ్రామం రావడం జరిగిందని పెద్ద సుబ్బరాయుడు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హత్యా రాజకీయాలకు స్వస్థిపలకాలని హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మరిన్ని హత్యలు జరిగే అవకాశం ఉందని నారపురెడ్డి, పెద్దిరెడ్డి, జమాల్‌రెడ్డి ఇతర వైసీపీ నాయకులకు పోలీసులు రక్షణ కలి ్పంచాలని కోరారు.

## కొత్తపల్లి తహాశీల్దార్‌గా ఉమా రాణి

**కొత్తపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్తః** మండల తహాశీల్దార్‌గా జి ఉమారాణి రానున్నారు. ఇందుకు సంబంధిం చిన ప్రభుత్వ ఉత ్తర్వులు ఆదివారం వెలుడ్డాయి. గతంలో సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా ఆత్మ కూరు తహాశీల్దార్‌గా విదులు నిర్వ హిస్తున ఈమెను చిత్తూరు జిల్లా కూడేరు మండల తహాశీల్దార్‌గా బదిలీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆమెను సొంత జిల్లాకు రప్పించే క్రమంలో అక్కడి నుండి కొత్తపల్లి తహాశీల్దార్‌గా బదిలీ చేస్తు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈమె సోమవారం స్థానిక తహాశీలా ్దర్ కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## సీతారామపురంలో.. వైసిపి నేత దారుణ హత్య..!

**నంద్యాల, అగస్టు 4, ప్రభాతవార్తప్రతినిధి**



శ్రీశైలం నియోజక వర్గంలోని సీతారామపురముగ్రామానికి చెందిన వైసిపి నేత సుబ్బరాయుడు(60) దారుణ హత్యకు గురి అయ్యాడు. వివరాలోకి వెల్లితే మహానంది మండలంలోని సీతారామపురము గ్రామంలో శనివారం రాత్రి శ్రీశైలం మాజ. ఈ యంయల్ఎ శిల్పా చక్రపాణిరెడ్డి ముఖ్య అనుచరుడు సుబ్బరాయుడు ఇంటిపై ప్రత్య ర్థులు దాడి చేసి ఇంటిని ద్వంసము చేసి కర్రలు రాళ్తఓ కొట్టి దారుణంగా సుబ్బరాయుడు హత్యక చేశారు. అడ్డు వచ్చిన బార్య సుబ్బమ్మపై దాడి చేసి గాయ పరచగా అమెను నంద్యాల ప్రభుత్వ అసుప త్రికి చికిత్సకు పంపించారు. దీనితో గ్రామంలో ఉదీక్త వాతావరణము నెలకొంది. యస్పి అదిరాజ్‌సింగ్ రాణి గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామంలో శిల్పా చక్రపాణిరెడ్డి వర్గీయుడైన జమాల్‌రెడ్డి ప్రదాన అనుచరుడు సుబ్బారాయుడు ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి విజయం కోసం పని చేశాడు. దీనితో అతనికిపైఉ స్థానికంగా కొంవదరు టిడిపి నేతులు అసంతృప్తి, పగ పెంచకున్నారు. అందులో బాగంగనే శనివారము రాత్రి దాదాపు 30 మందికి పైగా ప్రత్య ర్థులు కర్రలు రాళ్లతో సుబ్బరాయుడు ఇంటిపై దాడికి పాల్పడి బీవత్సము సృష్టించారు. ఇంట్లో ఉన్నవస్తువులనుద్వంసమంఉ చేసి రాళ్లతో కర్రలతో కొట్టడముతో సుబ్బరాయుడు అక్కడిక్కడే మృతి చెందాడు, అడుడ వచ్చిన బార్య సుబ్బమ ్మపై దాడి చేసి గాయపరచారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామంలో ఉద్రుక్త నెలకొనడముతో అదదనపు పోలీసు బలగాయలను రప్పించి పికెటింగ్ నిర్వహించారు. జిల్లా యస్పి అదిరాజ్‌సింగ రానా గ్రామాన్ని సందర్శించారు. ఎన్నికల్లో వైసిపి ఓటు వేసినందుకు తన భర్తను హత్య చేసి తనపై కూడా దాడి చేవారని అసుపత్రిలో చికిత్స పొందతున్న మృతుని బార్య సుబ్బమ ్మ వాపోయారు.

## ఆయకట్టు రైతులకు సాగునీరందించండి..!

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఎల్ఎల్సి కాలువ కింద సాగు చేసుకుంటున్న ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వాలని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని హాలహర్వి మండల పరిధిలోని చింతకుంట నుండి బాపురం మీదుగా హోళగుంద వరకు భారీ వాహనాల్లో రైతులతో కలిసి ఎల్ఎల్సి కాలువపై పర్యటించారు. రైతులకు రావాల్సిన నీటివాటాపై ఎందుకు కోతలు విధిస్తున్నారని దీంతో తమ రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని టిబి బోర్డు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ కర్ణాటక రైతులు భారీగా అక్రమ జలచౌర్యానికి పాల్పడుతున్నారని జలచౌర్యం కాకుండ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే హోళగుంద రైతులకు డిస్టిబ్యూటర్ విడుదల చేస్తున్న నీటిపై మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. దీంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. చివరి ఆయకట్టు రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని అధికారులను హెచ్చరించారు.



# పశువులకు సీజనల్ వ్యాధుల పట్ల రైతులు నిర్లక్ష్యం చెయ్యొద్దు

: నల్ల పశువులు తెల్ల పశువులు తప్పనిసరిగా టీకాలు వేయించండి
: గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సేవలు
: ఆత్మకూరు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విడతల వారీగా టీకాలు పూర్తి
: త్వరలోనే ప్రారంభం కానున్న పశువుల లెక్కలు
: పశువులకు వ్యాప్తి చెందే ముద్ద చర్మ వ్యాధిపై ప్రత్యేక దృష్టి
: ప్రభాత వార్తతో ప్రత్యేకించి మాట్లాడిన ఆత్మకూరు పశుసంవర్ధక శాఖ ఇన్చార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ..

**ఆత్మకూరు ఆగస్టు 4 ప్రభాతవార్త** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని నల్ల పశువులకు తెల్ల పశువులకు గొర్రెలకు మేకలకు ఇతర జాతి పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పశుసంవర్ధక శాఖ అధికారులు సూచించిన పశువుల ఆరోగ్య జాగ్రత్తలపై టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు డివిజన్ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టారు ముఖ్యంగా ఆత్మకూరు పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ ఆధ్వర్యంలో ఎద్దులకు గేదెలకు గొర్రెలకు వివిధ రకాలైన బ్లూటంగ్ ముద్ద చర్మ వ్యాధి టీకాలు దూడలకు బ్లూసిల్ల అనే టీకాలను విడతల వారీగా పశువులకు వేయించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు ముఖ్యంగా ఆత్మకూరు పశు సంవర్ధక డివిజన్ స్థాయిలో ఆత్మకూరు కొత్తపల్లి శ్రీశైలం మండలాల పరిధిలో తెల్ల జాతి పశువులు10000 నల్ల జాతి పశువులు 16000 గొర్రెలు 50 వేలు మేకలు 15 వేల తో పాటు ఇతర జాతుల పశువులు కూడా అధిక సంఖ్యలోని ఉన్నాయి ప్రస్తుతం ఆత్మకూరు పశు సంవర్ధక శాఖ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి మండలం కేంద్రంలో ఒక వైద్యశాల మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో మరో పశు వైద్యశాల ఆత్మకూరు మండలంలోని మున్సిపాలిటీ ఒకటి కరివేన రెండు వెంకటాపురం మూడు శ్రీశైలం మండల పరిధిలోని సున్నిపెంట గ్రామంలో పశుసంవర్ధక శాఖ వైద్యశాలలను ఏర్పాటు చేశారు ఆయా ప్రాంతాలలోని రైతులు తప్పనిసరిగా వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వ్యాధి నిరోధక టీకాలను వినియోగించుకునే విధంగా పశువైద్య శాఖ అధికారులను రైతులు సంప్రదించాలని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పాడి రైతులకు అవగాహన



కార్యక్రమాలు కల్పిస్తూనే ఉన్నారు ఇప్పటివరకు విడతల వారీగా వేసిన టీకాలు పూర్తి కావడంతో ఈ నెల నుండి దూడలకు బ్రూషిల్లా అనే టీకాను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పశు వైద్యశాఖ అధికారులు ప్రారంభించనున్నారు అతి త్వరలోనే అన్ని మండల కేంద్రాలు మున్సిపాలిటీలు డివిజన్ కేంద్రాల పరిధిలో సెప్టెంబర్ 21 తేదీ నుండి పశు గణాంకాలు లెక్కలను సర్వే ప్రారంభించనున్నారు.

**ప్రభాతవార్తతో మాట్లాడుతున్న ఆత్మకూరు పశు సంవర్ధక శాఖ ఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. అరుణ**





సీజనల్ వ్యాధుల పట్ల నల్లజాతి తెల్లజాతి పశువులతో పాటు మేకలు గొర్రెలు పొట్టేళ్లు మరియు ఇతర జాతుల పశువులకు వివిధ రకాల వ్యాధులు సోకకుండ పాడి రైతులు పశుసంవర్ధక శాఖ వైద్యులు సూచించిన టీకాలను తప్పనిసరిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. గత రెండు నెలల నుంచి ఆత్మకూరు పశుసంవర్ధక శాఖ డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు పశు వైద్య శాఖ అధికారుల సేవలు విస్తృతంగా కొనసాగించేందుకు అధికార యంత్రాంగం ముందుందని తెలియజేశారు గ్రామీణ ప్రాంతాలలో ఆర్బికే కేంద్రాల నుంచి పశు వైద్యశాఖ సేవలను అందించేందుకు గ్రామీణ ప్రాంత రైతులకు అందుబాటులో ఉంటామని ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.

# ప్రాణం కోసం విలువ ఇచ్చే స్నేహితులను నమ్మండి

: మానవత్వంతో మంచితనాన్ని చాటుకుంటున్న ఆకుల.సలాం
: ఒంటరి జీవితాలతో గడుపుతున్న అనాధ వృద్ధులకు అన్ని విధాలుగా ఆర్థిక భరోసా కల్పిస్తా
: స్నేహితుల రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు బెడ్లు పంపిణీ



**ఆత్మకూరు ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్రాణాలు ఇచ్చే స్నేహితులను నమ్మి చరిత్ర గా నిలిచే విధంగా ఒకరికి ఒకరు సోదర భావంతో కలిసి మెలిసి ఉండి ముందుకు వెళుతున్న నేపథ్యంలో స్నేహితుల రోజు సందర్భంగా మరోసారి మానవత్వం చాటుకుని ఒంటరి జీవితంతో అనాధలుగా ఉన్న వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నేనున్నానంటూ ముందుకు వెళుతున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సామాజికవేత స్వచ్ఛంద సేవకులు ఆకుల సలాం ఆదివారం మండల పరిధిలోని ఎస్సార్బీసీ కాలనీలోనీ మానవత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బెడ్లు తోపాటు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆకుల సలాం మాట్లాడుతూ ముందుగా స్నేహితులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు మానవత్వంతో ముందుకు వెళ్లి సమాజంలో ఒంటరిగా బ్రతుకుతూ ఎలాంటి ఆర్థిక వనరులు లేక ఎంతోమంది పేదరికంలో నలుగుతున్నారని గుర్తు చేశారు ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని అన్నారు ముఖ్యంగా జన్మనిచ్చిన కొడుకులు కూతుర్లు తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేయడంతో ఒంటరి జీవితాలతో నలుగుతున్న వృద్ధ వయసులో ఉన్నవారికి ఆకలి తీర్చినప్పుడే నిజమైన సమాజ సేవకుడని వివరించారు నేటి యువతరం స్నేహితుల రోజు సందర్భంగా ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో అనాధలుగా ఉన్న వృద్ధులకు తోచిన సహాయాన్ని అందించి తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.

## సర్వం శుభకరం.. శ్రావణం..!

(మొదటి పేజీ తరువాయి ) :

**పలు విశేషాల 'పౌర్ణమి':** ఈ మాసంలో పౌర్ణమికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ పౌర్ణమినే 'రాఖీ' పౌర్ణమిగా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున అన్నకు చెల్లెలు, తమ్ముడికి అక్కా రాఖీని క ట్టటం, తన అన్నదమ్ములకు సకల విజయాలు చేకూరాలని ఆశించడం, తన తోబుట్టువుకు తాను రక్షగా ఉంటానని అన్నదమ్ములు చాటి చెప్పటం ఈ రాఖీ పౌర్ణమి విశిష్టత. ఇక శ్రావణ పౌర్ణమినే 'జంధ్యాల పౌర్ణమి'గా కూడా పిలుస్తారు. యజ్ఞోపవీతం ఉన్న ప్రతి ఒక్కరు ఆ రోజున పాతదాన్ని స్థానంలో కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించాల్సి ఉంటుంది..అంతేకాకుండా చైత్ర, వైశాఖ మాసాల్లో ఉపయనం అయిన వటువులు, ఈ పౌర్ణమి రోజున ముంజ విడుపుగా ఆచరిస్తారు. ఇక ఈ శ్రావణ పౌర్ణమికే మరొక విశేషం సైతం ఉంది..అదే హయగ్రీవ జయంతి.. జ్ఞానానికి ప్రతి రూపంగా హయగ్రీవుని పూజిస్తారు. మనిషి శరీరంతో, గుర్రం ముఖంతో హయగ్రీవుడు జన్మించింది ఈ శ్రావణ పౌర్ణమి రోజునే.. కనుక ఈ రోజు హయగ్రీవ స్తోత్రం పారాయణం చేసినా, హయగ్రీవ పూజ నిర్వహించినా అపారమైన జ్ఞాన సంపద కలుగుతుందని పురాణాలు చెపుతున్నట్లు పండితులు తెలియజేస్తున్నారు..ఇక ఈ శ్రావణ పౌర్ణమినే వైఖానన సంప్రదాయాన్ని పాటించేవారు 'వైఖానన జయంతి'గా కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు..

**ఉత్సాహం 'ఉట్టి' పడే కృష్ణాష్టమి:**
ఈ మాసంలో గ్రామ గ్రామాన ఉట్టికొట్టే సందడి నెలకుంటుంది. శ్రావణ బహుళ అష్టమిని 'శ్రీకృష్ణ జన్మాష్టమి'గా జరుపుకుంటూ ఆ రోజున ఊరిలోని ప్రధాన వీధుల్లో ఉట్టిని కట్టి దాన్ని కొట్టటానికి యువకులు ఎంలో ఉత్సాహంగా ఉరకలేయటం, వారిని వారించటానికి తోటి వారు, ఆడపడుచులు చేసే సందడి చూసి తీరాల్సిందే..ఈ నెల 26న కృష్ణాష్టమి కాగా అంతకు ముందు రోజు 25వ తేదిన శ్రీకృష్ణ జయంతిగా జరుపుకుంటారు. ఈ కృష్ణాష్టమి రోజున ప్రతి తెలుగు లోగిలిల్లో ముగ్గులు పెట్టి, శ్రీకృష్ణుని పాదాలు వేయటం ఆనవాయితీ..ఈ రోజున చిన్ని కృష్ణుడు తన ఇంటిలోకి నడిచి వస్తాడని ప్రజల నమ్మకం..అదే విధంగా ఈ రోజున ప్రత్యేకంగా శ్రీకృష్ణునికి పూజ చేసి వెన్నను, పాలను నైవేద్యంగా పెడుతారు. ఇది యాదవ కులస్థులకు ఇది ప్రత్యేమైన గొప్పదినం..

## గంజాయి,మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం..!

– ఎస్ఐ పెద్దయ్య నాయుడు



**హొళగుంద,ఆగస్టు 4,ప్రభాతవార్త :** గంజాయి,మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దామని ఎస్ఐ పెద్దయ్య నాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక బస్టాండ్‌లో గ్రామప్రజలకు గంజాయి,మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను తీసుకోవడం వలన మన శరీరానికి హాని కలిగించే కొన్ని పదార్థాలు ఉంటాయన్నారు. వీటిని ప్రపంచంలో డ్రగ్స్ అని కూడా అంటారన్నారు. మాదక ద్రవ్యాలు వాడడం వలన ఒక ప్రమాదమైన వ్యసనం అటవాటు అవుతుందన్నారు. వీటివల్ల నేటి యువతరం చెడు మార్గాల్లో నడుస్తున్నారన్నారు. కావున తమ ప్రాంతాల్లో వీటి నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ పరిసర ప్రాంతాల్లో విద్యాసంస్థలలో గంజాయి,డ్రగ్స్‌ను వినియోగించే వారి గురించి 100కు సంప్రదించాలని కోరారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను పసిగట్టాలని సూచించారు. అలాగే తమ పిల్లలు చెడుమార్గలలో వెళ్లకుండ వీటిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తగా ఉండాలి

-జర్జి అబ్దుల్ రహెమాన్

**కోవెలకుంట్ల , అగస్టు 4,ప్రభాతవార్త :** విద్యార్థులుసీజనల్ వ్యాదులు పట్ల అప్రమత ంగా ఉండాలని జూనియర్ సివిల్ జర్జి షేక్ అబ్దుల్ రహెమాన్ చెప్పారు. హైకోర్టు అదేశాల మేరకు గతరెండు రోజుల నుండి మెడికల్ క్యాంప్‌లను బార్ అసోషియేషన్ అద్వర్య ంలో నిర్వహిస్తున్నారు. అందులో బాగం గా అదివారము సంజామల మండలం లోని గిద్దలూరు గ్రామంలో సీమలతిప్ప మీద ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల్లో



మెడికల్ క్యాంప్‌ను జర్జి అబ్దుల్ రమెమాన్ అద్యక్షతన ఏర్పాటు చేశారు ఇందులో బాగంగా అక్కడి పిల్లలకు తగు సలహాలు సూచనలు అందించారు అనంతరము పేరుసోమల ప్రభుత్వం డాక్టర్ల బృందముతో పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపినీ చేశార లాయర్లు జియల్ నరసింహులు చంద్రుడు, బార్ అసోషియేషన్ అద్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొనా ్నరు.

## హాస్టల్ ప్రహారీ గోడ మరమత్తులు చేయించాలి



**దేవనకొండ,ఆగస్టు 4,ప్రభాతవార్త :** మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఉన్న బిసి ప్రీమెట్రిక్ హాస్టల్‌లకు ఉన్న ప్రహరీ గోడ మరమత్తులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవితేజ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ మండల నాయకత్వం బిసి హాస్టల్‌ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవితేజ మండల నాయకులు రాజు గౌతం మాట్లాడుతూ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రహరీ గోడ సరిగా లేక చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఎందుకంటే ప్రహరీ గోడను కిందవరకు నిర్మించకపోవడంతో దాని కింద నుండి పాములు,తేళ్లు,పందికొక్కులు,కుక్కలు రావడంతో విద్యార్థులు చాలా భయాందోళనకు గురవుతున్నారని ఎప్పుడు వచ్చి పాము,తేళ్లు కుడతాయోనని వారు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కావున స్థానిక వార్డెన్,జిల్లా స్థాయి అధికారులు స్పందించి కాంపౌండ్ వాల్‌ను మరమత్తులు చేయించి లోపలికి పాములు,తేళ్లు రాకుండ చూడాలని వారు డిమాండ్ చేశారు.

## మద్యాహ్న భోజన పథకం వివాదాలను త్వరగా పరిష్కరించాలి

**ఆదోని,ఆగస్టు 4,ప్రభాతవార్త :** మండలంలో మద్యాహ్న భోజన పథకం వివాదాలని త్వరగా పరిష్కరించాలని ఎస్టియు రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు,రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప అన్నారు. ఆదివారం ఎస్టియు భవన్ నందు ఆదోని,కౌతాళం మండలాల ఎస్టియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల ఆర్థిక కార్యదర్శి షేక్షావలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహదేవప్ప మాట్లాడుతూ మండలంలో



పలు పాఠశాలల్లో మద్యాహ్న భోజన పథకం ఏజెన్సీ మార్పు విషయంలో నెలకొన్న వివాదాలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. మండలంలో ఆర్‌జి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల గణేకల్ నందు పలు గ్రామాల్లో మద్నాహ్న భోజన పథకం ఏజెన్సీ మార్పు విషయమై రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు వివాదాలు సృష్టించుకోవడం ద్వారా హెచ్‌ఎం తీవ్రమైన ఇబ్బందులకు గురికాబడుతున్నారన్నారు. కావున పాఠశాలలో మాద్యాహ్న భోజన పథకం వివాదాలను వెంటనే పరిష్కరించి సంబంధిత అధికారులు త్రీమెన్ కమిటీపై ఒత్తిడి తీసుకొచ్చి ఏజెన్సీలు మార్పు జరిగిన చోట వెంటనే వారికి ఆర్డర్ కాపీలు ఇచ్చి వారిని మెనూ ప్రకారం వారికి కేటాయించిన పాఠశాలలో మద్యాహ్న భోజనం పథకం నిర్వహించేటట్లు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న,జిల్లా కార్యదర్శి గోపాల్,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు,మండల అధ్యక్ష, కార్యదర్శులు చింతకుంట రామకృష్ణ,సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శాతనకోట గ్రామ సహాయకురాలు మృతి

**నందికొట్కూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాతనకోట గ్రామ సహాయకురాలుగా విధులు నిర్వహిస్తున్న లాల్‌బి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆర్.ఐ. శ్యాలాదేవి మృతదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం డిపార్టుమెంట్ తరుపున అంత్యక్రియల నిమిత్తం రూ.25 వేలు నగదును మృతిరాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గ్రామ



రెవెన్యూ సహాయకుల సంఘం నుండి రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్, శివన్న, పవన్‌కుమార్, ముర్తుజావలి, శంకర్, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం

– డిప్యూటీ తహశీల్దార్ మహేష్ కుమార్

**పెద్దకడుబూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త :** ప్రతి సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే మీ కోసం కార్యక్రమం ఇక నుండి ఎంపిడిఓ కార్యాలయం నందు మీటింగ్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు అర్జీల రూపంలో అధికారులకు తెలియజేయాలని డిప్యూటీ తహశీల్దార్ మహేష్ కుమార్ ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని వివిధ



గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమం అధికారుల దృష్టికి తీసుకురావచ్చని వాటిని పరిశీలించి సంబంధిత అధికారుల చేత సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మీ కోసం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా ఉరుకుందకు పాదయాత్ర

**పెద్దకడుబూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త :** శ్రావణమాసం అమావాస్య సందర్భంగా రోడ్డు డెవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు నుండి దాదాపు 500మంది భక్తులు ఉరుకుంద దేవస్థానానికి పాదయాత్రగా వెళ్లారు. సోమవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ప్రతి ఏడాది శ్రావణమాసం సందర్భంగా



గ్రామస్తులు ఉరుకుంద క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరి మొక్కులు తీర్చుకుంటున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రణమండల ఆంజనేయస్వామి దీక్షలు

**ఆదోని అర్బన్,ఆగస్టు 4,ప్రభాతవార్త**

పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ రణమండల ఆంజనేయస్వామి దీక్షలు నేటి నుండి మొదలు కానున్నాయని గురుస్వామి శ్రీనివాసులు స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం మొదలు కావడంతో శ్రీ రణమండల ఆంజనేయస్వామి దీక్షలు తీసుకునే వారు స్వామి వారి మాలలు ధరించి 41దినములు దీక్షను చేపడతారన్నారు. ఈ నేపథ్యంలో



ఉదయం,సాయంత్రం చన్నీటి స్నానం చేసి ఉదయం,సాయంత్రం స్వామి వారిని స్మరిస్తూ భజన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అలాగే ఒక్క పూట భోజనం చేస్తూ స్వామి వారిని నిత్యం స్మరిస్తూ ఎంతో భక్తిశ్రద్దలతో సాధారణ జీవితం గడుపుతారన్నారు. స్వామి వారి మాల ధరించి నిత్యం స్వామి వారిని నామస్మరణ చేసుకుంటే ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. అలాగే భక్తిశ్రద్దలతో స్వామి వారిని కొలిస్తే కొలిచే వారికి అడిగిన కోరికలు తీర్చే కొంగు బంగారం అని తెలియజేశారు. అలాగేప అంబేద్కర్‌నగర్‌లో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రారంభమైన ఈ మాలధారణ దీక్షలు ఇప్పుడు పట్టణంలో చాలా ఆలయాల్లో మాలలు ధరించే స్వామి వారి భక్తుల సంఖ్య ఎక్కువైందని ప్రతి ఏడాది మాల ధరించే భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. 41రోజులు కఠిన దీక్ష చేపట్టిన తరువాత శ్రీ రణమండల ఆంజనేయస్వామి ఇరుముడిని కట్టుకుని కొండపై ఉన్న స్వామి వారికి సమర్పించిన అనంతరం దీక్ష ముగుస్తుందని తెలిపారు.

## బోనాల కుండతో కాతా రమేష్‌రెడ్డి

**మిడుతూరు, ఆగస్టు04, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని దేవాలయంలో పుట్టినరోజును పురస్కరించుకొని శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ ఖాతా రమేష్‌రెడ్డి బోనాలకుండను తలపై పెట్టుకుని, తొగల వీర క్షత్రియులు, మహిళలు



వెంటరాగా దేవాలయం ఆవరణం చుట్టూ ప్రదక్షణ చేశారు. దేవాలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శ్రీను, రంగస్వామి, శేషయ్య, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలి

**కర్నూలు విద్య, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను సత్వరమే పరిష్కారం చేసి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి నాగరాజు, బి వెంకటేశ్వర్లు, బి



నాగరాజులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంఎస్టీయు ముఖ్యనాయకుల ప్రాంతీయ సమావేశం కోడుమూరు నందు కొండపేట ప్రాథమిక పాఠశాల నందు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు విడుదలచేసిన జీఓల వద్ద ప్రభుత్వ విద్యారంగం ముఖ్యంగా ప్రాథమిక విద్య నిర్వీర్యం అయే ్యపరిస్థితికి చేరుకుందని సత్వరం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలని ఉన్నత పాఠశాలలో ఆగ్లమాధ్యంతో పాటు తెలుగును సమాంతర మాధ్యంగా కొనసాగించాలని ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలను తగ్గ ్ంచాలని, ఉపాధ్యాయుల కొరతను పనిసర్దుబాటు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల నియమించాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపచేయాలని కోరారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకే కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాతపెన్షన్ అమలు చేయాలని కోరారు. అలాగే 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో సీనియర్ నాయకులు పి దేవేంద్రప్ప, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను సీజ్ చేసేంతవరకు పోరాటం చేస్తాం

– పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు

**నంద్యాల, ఆగష్టు 4, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆద్వర్యంలో ప్రభుత్వ అనుమతి లేకుండా హాస్టల్ నడుపుతున్న ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్‌ను రద్దుచేయాలని పద్మావతీ సర్కిల్ వద్ద దర్నా చేయడం జరిగింది. ఈంసందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు



జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి బాలజీ మాట్లాడుతూ ఎస్‌డిఆర్ స్కూల్‌లో శుక్రవారం రాత్రి ఎస్‌డిఆర్ విద్యాసంస్థల అధితనే కొండారెడ్డి పుట్టినరోజు సందర ్భంగా జరిగిన విద్యార్థులకు అందించిన భోజనంలో ఫుడ్ పాయిజన్ అవ్వడంతో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా కలెక్టరు సమగ్ర విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఎస్‌డిఆర్ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అడుతున్న పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌డిఆర్ పాఠశాలకు హాస్టల్ వసతిపై అనుమతులు లేకపోయినా విద్యార్థుల నుండి లక్షల రూపాయలు వస్తున్న యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి తక్షణమే ఎస్‌డిఆర్ పాఠశాలలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎస్‌డిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేసే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నంద్యాల డివిజన్ నాయకులు చందు, సుధీర్, కళ్యాణ్, ధను, హరి, వంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు డబ్బు ఇస్తావా....లేదా చస్తావా...

**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్తః** నంద్యాల శివారులోని ఎస్‌డిఆర్ స్కూల్‌లో కొంతమంది దుండగులు విద్యార్థులపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. స్కూల్ యాజమాన్యం ఓ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. అదే స్కూల్‌కు సంబంధించిన లోకేష్‌రెడ్డి అతని స్నేహితుడు డిన్నర్ ముగించుకొని ఇంటికి తిరుగుప్రయాణంలో వెంకటేశ్వరపురం



గ్రామానికి చెందిన కొందరు దుండగులు ఎస్‌డిఆర్ స్కూల్ పక్కనే వెంచర్‌లో మద్యం సేవించిన దుండగులు ఎస్‌డిఆర్ స్కూల్ సంబంధించిన విదా ్యర్థులను అడ్డగించి తమకు డబ్బులు ఇవ్వాలి లేదంటే ఇక్కడే చంపిపాతిపెడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. విద్యార్థులను చచ్చేవిధంగా విచక్షణారహితంగా గుండెలపై కాళ్ళతో తంతూ దారుణానికి పాల్పడ్డారు. అంతేకా వారి వద్ద టూ వీలర్ వాహనాల తాళాలు తీసుకొని తమవద్దనే ఉంచుకున్నారు. లోకేశ్వర్‌రెడ్డి ఆ దెబ్బలకు తాళలేక స్పృహతప్పి పడిపోయారు. అయినా దుండగులు కనికరం లేకుండా కంకర రాళ్ళపై ఈడ్చుకుంటూ వెళ్లారు. కాళ్ళకు మొక్కి మా వద్ద డబ్బులు లేవు అని వేడుకున్నా కనికరించలేదు. లోకేశ్వర్‌రెడ్డిని చెవి కొరికితే రెండుగా చీలిపోయింది. జరిగిన సంఘటనపై తాలూక పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## మైనార్టీల సమస్యలపై పోరాటం

**ఆదోని రూరల్,ఆగస్టు 4,ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీల విద్య,సామాజిక అభివృద్ధి కోసం,మైనార్టీల సమస్యలపై పోరాటం చేస్తామని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ యువత రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ సమక్షంలో మైనార్టీ



హక్కుల పరిరక్షణ సమితిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఫారూఖ్ షుబ్లీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంహెచ్‌పిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మైనార్టీల భాగస్వామ్యం పెంచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఎంహెచ్‌పిఎస్ కులమతాలకు అతీతంగా సేవలందిస్తుందన్నారు. పీడిత వర్గాలకు అండగా ఉంటూ అవినీతి,అక్రమాలకు వ్యతిరేక పోరాటంలో ఎంహెచ్‌పిఎస్ ముందుంటుందన్నారు. అనంతరం నూర్ అహ్మద్‌ను శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యువత వసీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హొళగుంద,ఆగస్టు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం అమావాస్య ప్రారంభం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మహేష్‌స్వామి,గిరిస్వామి,పంపన్నస్వామిలు అభిషేకం,బిల్వార్చన,బండారుఅర్చన,అమ్మవారికి కుంకుమార్చన,ఆకుపూజ,మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు ఈ ఏడాది వర్షాలు బాగా పడి అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులు కుంకుమ,బండారు ప్రతి మెట్టుకు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడికి ...చెట్టు కింద గూడు

: ఒంటరి జీవితంతో నలుగుతున్న డాక్టర్ కె. జోషి బాబు
: ఆత్మకూరు పట్టణంలో సహాయం కోసం ఎదురుచూపులు
: 1987 నుండి 1995 వరకు టిడిపి పార్టీలో కీలక నేతగా పనిచేసిన జోషి బాబు
: టిడిపి మైనార్టీ నాయకుడు సామాజికవేత మోటర్ షఫీవుల్లా సహాయంతో పూట గడుపు ముందుకు
: ఈ జీవితానికి చెట్టు కిందనే ఆస్తిపాస్తులు లెక్కేసుకుంటున్న నిస్సహాయకమైన జీవితం
: సినిమా లోనే కాదు నిజ జీవితంలో జరిగిన యదార్థ సంఘటన





**ఆత్మకూరు ఆగస్టు4, ప్రభాతవార్త:** సమాజంలో ప్రజలకు సేవ చేయాలంటూ ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని జీవితంలో స్థిరపడి కుటుంబం భార్యా పిల్లలతో కలిసిమెలసి జీవించాల్సిన దుస్థితి కేవలం ఒక మానవుడికే దక్కిందని చెప్పవచ్చు పెద్దలు చెప్పిన మాటలు ఈ రోజుల్లో నిజమవుతున్నాయని చెప్పవచ్చు కొన్ని జీవితాలపై సినిమా రూపంలో ప్రేక్షకుల ముందు తెరపై చూపించేవారు నిజ జీవితంలో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగిన ఓ ప్రముఖ టిడిపి పట్టణ అధ్యక్షుడు వైద్య వృత్తిలో ప్రత్యేక పేరు సంపాదించుకున్న కె.జోషి బాబు జీవిత **సంఘటనపై ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం..**

తెలుగుదేశం పార్టీ అభిమానంతో ఏ చిన్న సంఘటన జరిగిన నేనున్నానంటూ ఒకప్పుడు కార్యకర్తలకు నాయకులకు భరోసా కల్పించి రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసి నేడు పార్టీ అభిమానం ఉన్న గుర్తింపు లేని నాయకుడిగా నెలకొన్నారు ప్రజల కోసం అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ఎన్ని అవాంతరాలు ఎదురైన భరిస్తూ ముందుకు వెళ్తున్న జోషి బాబు జీవితం నేడు అండాకారంలో మిగిలిందని చెప్పవచ్చు ఒక వేప చెట్టు కింద తారుపట్టాలతో ఇంటిని నిర్మించుకొని ఎవ్వరు లేని ఒంటరి జీవితాన్ని అనుభవిస్తూ కుటుంబాన్ని సర్వం కోల్పోయి నేడు ఎవరూలేని ఒంటరిగా బ్రతుకుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు 1987 సంవత్సరం నుంచి 1995 వరకు టిడిపి పట్టణ అధ్యక్షుడిగా కీలకమైన రాజకీయాలు కొనసాగించారు నేడు టిడిపి అధికారంలోకి రావడంతో ఒంటరిగా వేప చెట్టు కింద జీవనం కొనసాగిస్తు పార్టీ అభిమానాన్ని మనసులో చాటుకుంటున్నారు ఎవరూ లేని ఈ వృద్ధాప్య వయసులో ఉన్న జోషి బాబుకు టిడిపి ప్రభుత్వమే అండగా నిలచి అతని జీవన ఉపాధి కోసం పెన్షన్ మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రభుత్వం మంజూరు చేసే రెండు సెంట్లు స్థలం సొంత ఇంటి కల నెరవేర్చాలని పలువురు టిడిపి అభిమానులు వాపోతున్నారు.

ఆత్మకూరు పట్టణంలో శాంతి ఆయుర్వేద వైద్య సేవలను అందించిన డాక్టర్ కె. జోషి బాబు... వైద్య వృత్తిలో పేద ప్రజలకు ఆయుర్వేదం వైద్యాన్ని అందించేందుకు ఓ చిన్న క్లినిక్ ను ఏర్పాటు చేసుకొని పట్టణ ప్రజలకు గ్యాస్ ట్రబుల్ కీళ్ల నొప్పులు శిరోవతము పసిరికలు తిమ్మిర్లు అమీబియాసిస్ నరాల బలహీనత మరెన్నో దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సహాయం అందించిన ఘనత డాక్టర్ కె జోషి బాబు కె దక్కిందని చెప్పవచ్చు తన తండ్రి పోలీసు శాఖలో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన కుటుంబ చరిత్ర కూడా ఉందని చెప్పవచ్చు నేడు ఎవ్వరు లేని ఒంటరి జీవితంతో దాతల సహాయం కోసం పొట్ట కూటి కోసం వెతుకులాడుకుంటున్న ఈ జీవితానికి కడుపు నింపేందుకు ఆత్మకూరు పట్టణానికి చెందిన మైనార్టీ టిడిపి నాయకుడు సామాజికవేత మోటార్ షఫీవుల తనకు చేతనైన సహాయ సహకారాలను అందించేందుకు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు ఇప్పటికైనా జోషి బాబు అభిమానాన్ని టిడిపి పార్టీ గుర్తించి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో జోషి బాబుకు అండగా నిలచి ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా సహాయం అందించాలని పలువురు పట్టణ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క్ రాష్ట్ర ప్రముఖ్‌గా తూముకుంట ప్రతాపరెడ్డి



**కర్నూలు విద్య, ఆగష్టు 4, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క్ రాష్ట్ర ప్రముఖ్‌గా తూముకుంట ప్రతాపరెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు నందిరెడ్డి సాయిరెడ్డి, కాకర్ల రాముడులు తెలిపారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో కేంద్రీయ నాయకుల మార్గదర్శనంలో జరిగిన సమావేశంలో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. తూముకుంట ప్రతాపరెడ్డి గత 25 సంవత్సరాలుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో నగర స్థాయిలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్‌లో జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలలో హిందూ సమాజ సంఘటన కొరకు క్రియా శీలకంగా హిందూ సమాజ సంఘటన కొరకు పనిచేశారన్నారు. రాష్ట్ర ప్రముఖ్‌గా బాధ్యత తీసుకున్న తూముకుంట ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నా మీద రాష్ట్ర నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా అధిక సమయం ఇచ్చి పనిచేస్తానని తెలిపారు. ఈరాష్ట్ర సమావేశాల్లో రాష్ట్ర నాయకులు వివిధ జిల్లాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# బాలికపై అంగన్‌వాడి టీచర్ దాష్టీకం

- బాలికను చితకబాదిన టీచర్
- పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు
- విచారణ చేస్తున్నామన్న సూపర్‌వైజర్



**మంత్రాలయం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఓ అంగన్‌వాడి టీచర్ బాలికను విచక్షణ రహితంగా కొట్టడంతో బాలిక తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ సంఘటన శనివారం మంత్రాలయంలో జరిగింది. బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే అంగన్‌వాడి టీచర్ ఓ ప్రముఖపార్టీ రాజకీయనేత కావడంతో అంగన్‌వాడి టీచర్‌పై కేసు నమోదుకాకుండా చేసుకున్నట్లు తెలిసింది. వివరాల మేరకు మంత్రాలయంలోని రెండవ అంగప్‌వాడి సెంటర్‌లో మంత్రాలయానికి చెందిన శారమ్మ, మహేష్‌ల కుమార్తె మనీష అనే బాలిక అంగన్‌వాడి సెంటర్‌కు ప్రతిరోజు వెళుతోంది. అందులో భాగ ంగానే అంగన్‌వాడి సెంటర్‌కు వెళ్ళిన మనీషను టీచర్ శ్వేత తానుచెప్పిన పాఠాలు సరిగా చెప్పకపోవడంతో ఆగ్రహించి బెత్తంతో బాలిక శరీరంపై విచక్షణ రహితంగా కొట్టింది. బాలిక వీపుపై వాతలు పడడంతో బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే అంగన్‌వాడి టీచర్ తండ్రి రాజకీయనేత కావడంతో బాలిక తల్లిదండ్రులతో మేము మాట్లాడుకుంటామంటూ ఎఫ్ఐర్ కాకుండా అధికారులను మేనేజ్ చేశారు. బాలికను చితకబాదిన అంగన్‌వాడి టీచర్‌పై కఠిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మిని ప్రభాతవార్త వివరణ కోరగా అంగన్‌వాడి టీచర్ బాలికను కొట్టిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని సూపర్‌వైజర్ తెలియజేశారు.

# ఖాజాకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తాం

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త ఖాజాకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తామని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు ఖాజా అనారోగ్యంతో బాధపడుతూ బనగానపల్లె పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అక్కడికి వెళ్లి ఖాజా ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నాయని సీరియస్‌గా ఉందని వైద్యులు చెప్పడంతో అప్పటికప్పుడు బీసీ రాజారెడ్డి అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించి మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. అలాగే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి బిల్లు డబ్బులు మొత్తం చెల్లించి బీసీ రాజారెడ్డి తన ఉదారస్వభావాన్ని చాటుకున్నారు. అలాగే నంద్యాలలోని వైద్యులతో మాట్లాడి ఖాజాకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తామని బీసీ రాజారెడ్డి వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.

# బీటలు బారిన రాయల చెరువు..!

**- నిండుకుండలా ఉండవలసిన చెరువు చుక్కనీరు లేకపోయే..**



**పెద్దకడుబూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తయినా చెరువులు నీరు లేక బీటలు బారుతున్నాయి. నిండుకుండలా ఉండవలసిన చెరువులు ఎడారులుగా కనబడుతున్నాయి. చెరువు కింద సాగు చేసుకునే రైతుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఉన్న రాయల చెరువులోకి చుక్కనీరు రాలేదు. చెరువు కింద ఈ చెరువు కింద చిన్నతుంబళం, నాగలాపురం, ఓం నగర్, సింగరాయచనహళ్లి, బసలదొడ్డి, మాలపల్లి తదితర 9గ్రామాలకు దాదాపు 1050ఎకరాలకు ప్రతి ఏటా రెండు పంటలకు సాగునీరు అందుతుంది. ఈ ఏడాది కనీసం ఒక పంటకైనా సాగునీరు అందుతుందో లేదో అని రైతులు బెంగ పెట్టుకున్నారు. వర్షాలు బాగాపడి ఉంటే జూలై నెలలోనే నిండుకుండలా చెరువు ఉండవలసి ఉండగా నేటికీ చెరువులో చుక్కనీరు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం ఎల్ఎల్‌సి కాలువ నుండి అయినా అధికారులు చెరువుకు నీటిని విడుదల చేయలేదు. ఇటు వర్షాలు రాక ఎల్ఎల్‌సి కాలువ నుండి అయినా నీరు విడుదల చేయకపోవడం వల్ల రాయల చెరువుకు ఈ పరిస్థితి వచ్చిందని పలు గ్రామాల రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు కింద ఉన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎల్ఎల్‌సి కాలువ, బసలదొడ్డి రిజర్వాయర్ నుండి రాయల చెరువుకు నీరు విడుదల చేయాలని పలు గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గడివేముల, ఆగస్టు04, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో ఆదివారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞ కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర రాయలసీమ లాజిస్టిక్ కన్వీనర్ మంజునాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమ్నాన దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ సభ్యులుగా భాగస్వాములై మిగిలిన వారితో కూడా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ఈ సభ్యత్వం చేయించుకోవడం వల్ల రూ.5 లక్షలు ప్రమాద జీవిత బీమా సౌకర్యం, ప్రమాద బీమా రూ.50 వేలు కల్పిస్తామన్నారు. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారంతో ముగియనున్నదని చెప్పారు. జనసేన పార్టీలో చేరాలనుకునే వారు గడివేముల ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న శిబిరంలో సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకై 7386002002 నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ధరణి చంద్రమోహన్, మహమ్మద్‌రఫీ, కార్యకర్తలు సురేష్‌బాబు, సుధాకంరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రవిచంద్ర, మహేష , ఫరూక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ఎస్సీ వర్గీకరణ భారత రాజ్యాంగానికి వ్యతిరేకం

**- పాములపాడులో మాలమహానాడు నాయకుల నిరసన**



**పాములపాడు, ఆగష్టు 04, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తు ఆదివారం మండల కేంద్రమైన పాములపాడులో మాలమహానాడు నాయకులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా మాలమహానాడు నాయకులు రాజు, ఎర్రన్న, మల్లయ్య, రాజన్న, స్వామిదాసు, అంకన్నలు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును మరోసారి పరిశీలించాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు వర్గీకరణ తీర్పును గమనించాలని సూచించారు. వెనకబడిన ఎస్సీలకు చేయూత అందించి అభివృద్ధి చేయడానికి భారత రాజ్యాంగం కల్పించిందని ఇప్పుడు రిజర్వేషన్లను వర్గీకరించడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరించడం సరైందని కాదని ఆరోపించారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈనెల 21న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నగేష్, సుధాకర్, బాలస్వామి, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పగిడ్యాల తహశీల్దార్‌గా యం.శివరాముడు



**పగిడ్యాల, ఆగస్టు 4.ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పగిడ్యాల తహశీల్దార్‌గా యం.శివరాముడును నియమించారు. ప్యాపిలిలో పనిచేస్తున్న యం.శివరాముడును సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లా చౌడేపల్లికి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో పగిడ్యాలలో పనిచేస్తున్న బి.భారతిని అనంతపురం జిల్లా గుత్తికి బదిలీ చేశారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం తహశీల్దార్‌ల బదిలీలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గతంలో పగిడ్యాల తహశీల్దార్‌గా పనిచేసిన బి.భారతిని ప్యాపిలి తహశీల్దార్‌గా నియమించగా గతంలో ప్యాపిలిల తహశీల్దార్‌గా పనిచేసిన యం.శివరాముడును పగిడ్యాల తహశీల్దార్‌గా నియమించారు.

# సమాజంలో చిన్నారులను ఆదుకోవడం ప్రతిఒక్కరు బాధ్యతగా స్వీకరించాలి

**- టీడీపీ నాయకురాలు కోట్ల చిత్రమ్మ**



**బేతంచెర్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:** సమాజంలో ఎంతో మంది చిన్నారులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ బాల్యాన్ని కోల్పోవడంతోపాటు విద్యకు దూరమవుతున్నారని అలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతిఒక్కరు ముందుకురావాలని టీడీపీ నాయకురాలు కోట్ల చిత్రమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అన్నపూర్ణ చిన్నపిల్లల అనాథ ఆశ్రమంలోని 20 మందికి ఆమె స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. అనాథ ఆశ్రమంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, కడు పేదరికంలో ఉన్న చిన్నారులు ఉంటున్నారు. వీరందరూ వివిధ పాఠశాలలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారు. విషయం తెలుసుకున్న కోట్ల చిత్రమ్మ వారి విద్యాభ్యాసానికి తనవంతు బాధ్యతగా స్కూల్ యూనిఫామ్స్, విద్యా సంవత్సరానికి కావాల్సిన పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించినట్లు తెలిపారు. అనంతరం చిన్నారులతో మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకోవాలని అవసరమైన మేరకు తనవంతు చేయూతనందిస్తానని ఆమె అన్నారు. ఆమెతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చౌడేశ్వరి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

**గడివేముల, ఆగస్టు04, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గని గ్రామంలో ఆదివారంనాడు చౌడేశ్వరిదేవి జన్మదినం పురస్కరించుకుని చౌడేశ్వరిదేవికి అర్చకులు అద్ద దేవి దీప్తి, అద్దా అఖిలాండేశ్వరి, అద్దా కార్తీకశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలుఅందించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వివిధ రకాల పూలతో అలంకరించి చౌడేశ్వరిదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 4, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిషనరు పి వి రామలింగేశ్వర్ ఆదివారం తెలిపారు. నగర పాలకకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే ఆర్జీ, అధార్, మొబైల్ నంబర్‌తో వచ్చి ప్రజలు ఫిర్యాదలు చేయవచ్చున్నారు. సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని కమిషనరు పేర్కొన్నారు.

# స్నేహం విలువను చాటిచెప్పిన తోటి మిత్రులు

**-స్నేహితుని కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం**



**మాలపల్లి (మంత్రాలయం), ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆపదలో ఆదుకున్నవారే నిజమైన స్నేహితులంటారు. అలాంటి స్నేహితులు ప్రస్తుత కాలంలో ఉండడం చాలా అరుదనే చెప్పాలి. అయితే ఈ స్నేహితులు మాత్రం తమ విలువైన స్నేహం విలువను చాటిచెప్పి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్నతమ మిత్రుని కుటుంబానికి స్నేహితుల దినోత్సవం సందర్భంగా అండగా నిలబడి నిజమైన స్నేహం విలువను సమాజానికి తెలియజేశారు. వివరాల మేరకుమండల పరిధిలోని మాలపల్లి గ్రామానికి చెందిన చిన్నతుంబళం ఖాదర్‌భాష అనేవ్యక్తి గతకొద్ది రోజులక్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అయితే ఖాదర్‌భాష పదవ తరగతి మిత్రులైన నరసింహులు, శ్రీకృష్ణ, సుధీర్, రాముడు, వీరేష్, వీరభద్ర, యూసుఫ్, గోవర్దన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లయ్య, నజీర్‌భాష తదితరులు అందరూ కలిసి రూ.50,000 ఖాదర్‌భాష కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆపదలో తమను ఆదుకున్న వారికి ఖాదర్‌భాష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఆపదలో ఆదుకున్న ఖాదర్‌భాష స్నేహితులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# మల్యాల దేవుని మాన్యం భూములను వేలం వేయాలి



**నందికొట్కూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్యాల గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి, శ్రీఆంజనేయస్వామి, శివాలయం దేవాలయాలకు చెందిన భూములను వెంటనే వేలం వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్, సి.ఐ.టి.యు పట్టణ కార్యదర్శి, డివైఐఎఫ్ అధ్యక్షులు దూదేకులబాబు డిమాండ్ చేశారు. ఆదివారం దేవాలయ భూములను పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు దేవాదాయశాఖ అధికారులు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఇంత వరకు దేవుని మాన్యం భూములను వేలం వేయక పోవడంతో అవి బీడుభూములుగా మారాయన్నారు. ఇప్పటికైన దేవదాయశాఖ ఉన్నతాధికారులు స్పంధించి మాన్యాలను వేలం వేయాలని లేని పక్షంలో ఆంధోళనను చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రంలో చిన్న సవారి, వెంకటస్వామి, చిన్నభాష నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం అభివృద్ధికి యువత పాటు పడాలి



**కోడుమూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త :** లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు ముస్లీం యువత పాటుపడాలని కోడుమూరు మండల అవాజ్ కమిటి సభ్యులు ఆశాబావం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ముస్లీంల షాదీఖానాలో నూతన అవాజ్ కమిటి కార్యవర్గం ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను అవాజ్ బాధ్యులు రాజోలి కాజా అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముస్లీం సంఘం ప్రతినిధులంతా ముస్లీంల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కార్యవర్గం ఎన్నికల్లో కోడుమూరు పట్టణ అవాజ్ కమిటి అధ్యక్షులుగా ఖాజీ ఇషాక్, కార్యదర్శిగా పి.హుస్సేన్ పీరా, ఉపాధ్యక్షులుగా పి.హుస్సేనప్ప, సునార్ షాషావలి, ఉపకార్యదర్శిగా మెట్ట షఫీ, ఖురేసి, మిన్నల్లా, అచ్చుగట్ల మాలిక్, కోశాధికారిగా ఇంటర్నేషనల్ ముష్సేన్, కలేగర్ రఫీక్‌లను ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా నాటూర్ దావుద్, రాజోలి ఖాజా, పాలిష్ కట్టర్ రఫీ, ఖరేషి గుడుస, బుల్లేట్ భాష, అచ్చుగట్ల అజీజ్, ఎస్.ఫారూఖ్, ఫీరావలి తదితరులను ఎన్నుకున్నారు. నూతన అవాజ్ కమటీ కార్యవర్గంకు ఎన్నికైన నాయకత్వ సభ్యులంతా ప్రభుత్వ పరంగా అందే పథకాలను ముస్లీంలకు అందేలా కృషి చేయడంతో పాటు నిరంతరం సంక్షేమానికి పాటుపడుతామని ప్రకటించారు. వీరి ఎన్నికకై ముస్లీంల పెద్దలంతా కమిటి కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల కిట్ల రవాణా భత్యం నిధులు మాయం..

- రవాణా చార్జీలు, సీస్ నిధులు రూ.2.50 లక్షలు పక్కదారి..
- స్టాక్ పాయింట్ నుండి ఆయా పాఠశాలకు సొంత ఖర్చుతో తీసుకెళ్లిన హెచ్‌ఎంలు..
- బాలికల శానిటరి న్యాప్‌కిన్‌లలోనూ ఎంఈవో-2 చేతివాటం..
- రాజకీయ నాయకులు నా శిష్యులే నంటూ హెచ్‌ఎంలను బెదిరిస్తున్న ఎంఈవో-2..




**కోసిగి, ఆగస్టు 4, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబందించి అందించిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్, శానిటరి న్యాప్‌కిన్‌లను ఆయాపాఠశాలలకు తరలించేందుకు అందించిన రవాణా భత్యం నిధులు ఎంఈవో-2 తన చేతివాటం ప్రదర్శించడంతో పక్కదారి మళ్లి నట్లుతెలుస్తోంది..ప్రభుత్వం నుండి మండల కేంద్రాలల్లోని ఎంఆర్‌సీలకు గానీ, లేదా ఏదైన పాఠశాలలో కెటాయించిన స్టాక్ పాయింట కువిద్యార్థి కిట్లు, పుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫామ్‌లను పంపిణీ చేసింది..అక్కడి నుండి మండలంలోని పలు గ్రామాలలో ఉన్నపాఠశాలలకు ఎంఈవోలు వీటిని రవాణా చేయాల్సి ఉంటుంది..అంతేకాక పాఠశాలలకు సంబందించినంత వరకు స్టాక్ పాయింట్ నుండి హామాలీలు ద్వారానే కిట్లను, యూనిఫామ్‌లను రవాణా చేయాల్సి ఉంటుంది.. ఇందుకు గానూ ప్రభుత్వం రవాణా భత్యంకింద మండలానికి సుమారు రూ.2లక్షల, 26వేల నగదును అందించింది.. కాగా స్టాక్ పాయింట్ నుండి ఆయా పాఠశాలలకుసంబందిత హెచ్‌ఎంలే తమ సొంత ఖర్చులతో విద్యార్థి కిట్లు, పుస్తకాలను, యూనిఫామ్‌లను తీసుకెళ్లారు.. రవాణా భత్యం గురించి అడిగితే ప్రభుత్వం నుండి వచ్చిన తరువాత ఇస్తాను.. చూస్తాను అంటూ ఎంఈవో-2 వారికి చెప్పి పంపినట్లు సమాచారం.. అలాగేబాలికలకు సంబందించి న్యాప్‌కిన్‌లను కూడా ఆయా పాఠశాలలకు విద్యాధికారులే పంపించాల్సి ఉండగా సంబందిత పాఠశాలల ఉపాధ్యాయులే వీటిని తమ సొంత ఖర్చులతో తీసుకెళ్లినట్లు హెచ్‌ఎంలు తెలుపుతున్నారు.. ముఖ్యంగా గత ప్రభుత్వంలో స్టేట్ ఎడ్యూకేషన్ అచ్చీవ్‌మెంట్ సర్వే అంటూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలను నిర్వహించేందుకు ఉన్నత చదువులు చదువుకున్నప్రైవేట్ వారితో సర్వేలు చేయించి పరీక్షలను నిర్వహించారు..వీరికి ప్రభుత్వం నుండి ఆయా పాఠశాలలకు సంబందించి దాదాపురూ.40వేలు వరకు నిధులు మంజూరు కాగా వాటిని కూడా పక్కదారి మళ్లించినట్లు తెలుస్తోంది..ఇక రవాణా భత్యం గురించి పలువురు హెచ్‌ఎంలు ఎంఈవో-2ను అడగగా ఇవ్వడానికి విముఖత చూపుతున్నట్లు వారు తెలిపారు..గట్టిగా అడిగితే తనకురాజకీయ నాయకులు తెలుసునని, ఎంఎల్‌ఎలు తమ శిష్యులేనని హెచ్‌ఎంలను బెదిరిస్తున నట్లు కొంతమంది హైస్కూల్ హెచ్‌ఎంలుతెలుపుతున్నారు..అంతేకాక పాఠ్యపుస్తకాలను, నోట్‌బుక్కులను, యూనిఫామ్‌ల మూటలను హామాలీలతో కాకుండా హైస్కూల్‌పిల్లలతో మోయిస్తూ ప్యాకింగ్ నిధులను స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ముఖ్యంగా పాఠశాలలకు తనిఖీవెళ్లినప్పుడు అక్కడి వారితో కాళ్ల కు మొక్కించుకుంటూ, చివరికి వంటవారితో మొక్కించుకుని వారికి అక్షింతలు ఇచ్చి ముదుపులుతీసుకుంటున న్నట్లు సర్వత్ర గుసగుసలు వినిపిస్తున్నాయి..ప్రభుత్వం నుండి వచ్చిన రవాణా భత్యం నిధులను నేటి వరకు సంబందితపాఠశాలల హెచ్‌ఎంలకు ఇవ్వకుండా వారిని వేధిస్తున్నాడని పలువురు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.. దీనికి తోడు సీఆర్‌పిలకుసంబందించిన నిధులు సైతం ఎంఈవో-2 తీసుకుంటూ వారికి కూడా ఇవ్వకుండా స్వాహా చేస్తున్నాడని సీఆర్‌పిలు తెలుపుతునా న్నరు..ఇప్పటికైనా జిల్లా విద్యాధికారులు స్పందించి విద్య పట్ల, విద్యార్థుల పట్ల, నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న కోసిగి ఎంఈవో-2పై సమగ్ర విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు..

**రవాణా భత్యం నిధులు అడిగితే బెదిరిస్తున్నాడు:**



గోవిందరాజులు, హెచ్‌ఎం. వందగల్లు హైస్కూల్..విద్యార్థి కిట్లు రవాణకు సంబందించి మేమే సొంత ఖర్చులతో తీసుకెళ్లాం..దీనికి సంబందించిన నిధులు ప్రభుత్వం నుండిఎంఈవో-2కు రావడంతో తాను వెళ్లి అడిగితే ఏమి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాడు.. అలాగే దీన్ని విషయంలో గట్టిగా అడిగితే తనకు రాజకీయ నాయకులు తెలుసునని, ప్రస్తుతం ఎంఎల్‌ఎలుగా ఉన్నవారు తమ శిష్యులేనంటూబెదిరింపులకు పాల్పడుతున్నాడు.. తాము ఖర్చుచేసిన నిధులను ఇవ్వకుండా ఎంఈవో-2 వేధింపులకు గురి చేస్తున్నాడు..

**సమాచారహక్కు చట్టం ముసుగులో బెదిరింపులు:**



రాజమౌళి, హెచ్‌ఎం. జెబియం ఎంపిపి స్కూల్, కోసిగి.

ఎంతో విలువైన సమాచార హక్కు చట్టంతో ఎన్నో ఏళ్ల నుండి పాఠశాల సమాచారం వేరే వ్యక్తులతో అడిగించి ఎంఈవో-2 తమను బెదిరిస్తూ చివరికి చేతి తడిపితే దానిని విరమింప చేస్తున్నాడు..అలాగే పాఠశాలలు తనిఖీ చేసే నెపంతో ఉపాధ్యాయులు,వంటపనివారితో కాళ్లను మొక్కించుకుంటూ తాను దైవంగా భావించుకుంటున్నాడు..ముఖ్యంగా విద్యార్థి కిట్ల రవాణకు సంబందించిరవాణ భత్యంను ఉపాధ్యాయులకు అందించకుండ తన వద్దనే ఉంచుకుని వేధిస్తున్నాడు..ఇలా మండలంలోని ప్రతి పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఈయన నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..

## వీధి కుక్కల దాడులతో హడలి పోతున్న ప్రజలు



**నందికొట్కూరు,ఆగష్టు 4 ,ప్రభాతవార్త:**

పట్టణంలో వీధి కుక్కల దాడులతో ప్రజలు హడలిపోతున్నారు. ప్రధాన రహదారులలో సైతం కుక్కలు గుంపులు గుంపులుగా చేరుకొని ద్విచక్ర వాహనలపై వెళ్ళే వారిపై దాడి చేయడంతో వారు భయపడి స్పీడుగా వెళ్ళి ప్రమాదాల బారిన పడుతున్నారు. పాఠశాలలకు, కళాశాలకు వెళ్ళే విద్యార్థులు రహదారులపై వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రుల యందు ద్విచక్ర వాహనాలపై వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇటీవలే పగిడ్యాల రోడ్డులో ఓ వృద్ధునిపై కుక్కలు దాడి చేయడంతో ఆయన తీవ్రగాయాలకు గురై ఆస్పత్రి పాలయ్యాడు. ఇదే పరిస్థితి పట్టణంలోని అన్ని వీధులలో ఉన్నందున దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరారు.

## కోరుమానుపల్లెలో పిచ్చికుక్క స్వైరవిహారం

**కొలిమిగుండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరుమానుపల్లె గ్రామంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. గ్రామ వీధుల్లో సంచరిస్తూ పలువురి పై దాడిచేసి గాయపరిచింది. ఓబులేసు, భారతమ్మ, రామిరెడ్డిలతోపాటు మరో చిన్నారి పై పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారు కొలిమిగుండ్ల ప్రభుత్వాసుపత్రికి చేరుకుని టీకాలు వేయించుకున్నట్లు బాధితులు తెలిపారు. కొన్ని రోజులుగా గ్రామాల్లో కుక్కల దాడి అధికమైందని అంతేకాకుండా మోటర్ సైకిల్ పై వెలుతున్న వాహనదారులను వెంబడించి భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయని ప్రజలు తెలిపారు.



## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి



**పాములపాడు, ఆగష్టు 4, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని బానుముక్కల గ్రామ సమీపంలోని ఈదులవాగులో బోయ మధు (24) అనే యువకుడి మృతదేహం ఆదివారం లభ్యమయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన బోయ నరసింహులు జయమ్మల కుమారుడు బోయ మధు గత నెల 31న ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఆ యువకుడు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్దకు వెళ్లి వెతికారు. అయితే ఈదులవాగులో మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. శరీరంపై దుస్తులు లేకుండా కుడిచేతికి కడెం మాత్రమే ఉండడాన్ని గమనించారు. చుట్టుపక్కలవారిని విచారించగా సమాచారం అందుకున్న మృతుని తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని తమ కుమారుడిగా గుర్తించారు. ఆత్మకూరు రూరల్ సిఐ నాగభూషణం, పాములపాడు ఎస్ఐ అశోక్‌లు సంఘటన స్థలం పరిశీలించి మృతుడి తండ్రి నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజా విజ్ఞప్తులు స్వీకరణ

**నంద్యాల, ఆగష్టు 4,ప్రభాతవార్తప్రతినిధి**

ఈనెల 5వ తేదిన నేడు సోమవారము నంద్యాల కలెక్టరేట్ సెంటినరీ హాల్లో ప్రజా పిర్యాదులపరిష్కార వేదిక కార్యక్రమంద్వారా ప్రజలనుండి అర్జిలు స్వీకరించనునట్లు కలెక్టరు రాజకుమారి అదివారము ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానిక ప్రజల నుంచి అర్జిలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవియన్ రెడ్రెస్సల సిస్టం( పిజిఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించే పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల సిస్టి ం ఉదయం 9.30 గంటలకు జిల్లా అదికారులంతా హాజరు కావాలని అమె తెతిపారు.

## కెసి కాల్వలకు 2,500 క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, ఆగష్టు 4, ప్రభాతవార్తః**

కర్నూలు-కడప కాల్వకు సుంకేసుల జలాశయం నుంచి 2,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అయితే మండలంలోని శాంతినియలం లాకేన్స్‌ల వద్దకు 1550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుంచి నిప్పుల వాగుకు 580 క్యూసెక్కులు, పూడిచెర్ల ఉప కాల్వకు 650 క్యూసెక్కులు, ఆలగనూరు ఇన్‌లెట్ చానల్ కాల్వకు 320 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు కెసికెనాల్ ఈఈ శ్రీనివాసనాయక్ ఆదివారం తెలిపారు.

## శ్రీశైల మల్లన్నక్షేత్రం కిటకిటా..

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు04,ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని కిటకిటాలా డాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.భకు ్తలు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్లు తేరవడంతో శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపో యాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది.ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అధికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భకు ్తల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



## చౌడేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు

**కొత్తపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్తః**



మండల కేంద్రంలో ఆదివారం చౌడేశ్వరీ ఆలయంలో చౌడేశ్వరీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి జలాభిషేకం, కుంకువ ార్చన, నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కాయకర్పూరం, దీప నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకు న్నారు.

## మాలమల్లేశ్వరి స్వామిని దర్శించుకున్న వీరభద్రగౌడ్



**ఆలూరు,ఆగస్టు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అమావాస్య కావడంతో కర్ణాటక,ఆంధ్ర భక్తులతో దేవరగట్టు కిటకిటలాడింది. ప్రతి అమావాస్యకు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన వసతి కల్పించారు. అలాగే తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌ను నాయకులు,కార్యకర్తలు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## నాటు సారా స్థావరాలపై సెబ్ అధికారుల పంజా ..

- 1200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- నాటు సారా విక్రయాలను పూర్తిగా నిరూల్మిండమే లక్ష్యం

**కోడుమూరు,ఆగస్టు 4, ప్రభాతవార్త ః**



కోడుమూరు సెబ్ అధికారులు నాటు సారా తయారీ కేంద్రాలు,నాటు సారా విక్రయాలపై పంజా విసురుతున్నారు. కోడు మూరు సెబ్ పరిధిలో ఎక్కడా కూడా అక్రమ మద్యం అమ్మకాలు,నాటు సారా వ్యాపారాల అమ్మకాలపై అధికారులు ఉక్కు పాదం మోపుతు న్నారు. ఇందులో భాగమే ఆదివారం కోడుమూరు సెబ్ సర్కిల్ పరిధిలోని అధికారులు వెల్దుర్తి మండలంలోని లక్ష్మీనగరం తండాలో కార్డాన్ అండ సర్చ్ చేయగా 35 లీటర్ల నాటు సారా,1200 లీటర్ల బెల్లం ఊటను ద్వంసం చేశారు. వీటిని తయారు చేసే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాదవ్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరెంటెండెంట్ ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో దాడులు చేశామని కోడుమూరు సి.ఐ రామాంజినేయులు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఆయా మండలాల్లో పూర్తి స్థాయిలో నాటు సారా తయారీ కేంద్రాలను,అక్రమ మద్యం వ్యాపారాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఎంచుకున్నా మన్నారు. ఈదాడులల్లో కోడుమూరు సెబ్ అధికారుల బృందం రాజేంద్ర ప్రసాద్, ఎస్.ఐలు సునీల్‌కుమార్, అలిబేగ్,ఫృద్వీ, రహనాబేగం, సిబ్బంది హనుమంతు,వెంకటేష్ నాయక్,అన్సార్‌భాషా, విరూపాక్షిరెడ్డి, కర్ణ,బషీర్ భాష,వెంకటరాముడు, షేక్షావలి, సువర్ణమ్మ,వరలక్ష్మీ పాల్గొన్నారు.

## వైభవంగా నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు4, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ కాశివిశాలాక్షి స్వరూపమైన నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి జయంతి వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢమాసం బహుళ అమావాస్య రోజున కాశిలో కొలువైన జగజ్జనీ కాశివిప్రుల కోరిక మేరకు నందవరం నందన చక్రవర్తి ఎదుట సాక్ష్యం చెప్పేందుకు తరలివచ్చి నందవరంలో శిలగా మారి శ్రీ చౌడేశ్వరిదేవిగా పూజలందుకుంటున్నారు. ఈ శుభదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఆషాఢమాసం అమావాస్య రోజున అమ్మవారి జయంతిని దేవస్థానం, పాలక మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉపకమిషనర్ కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వేకువజాము 5గంటల నుండి వేదపండితులు, ఆలయ వంశపారంపర్య అర్చకుల ఆధ్వర్యంలో ప్రాత:కాల పూజ, 6గంటలకు మహా మంగళహారతి, 7గంటలకు గణపతిపూజ, చండీహోమం, అభిషేకం, సహస్ర కుంకుమార్చన, మధ్యాహ్నం 12గంటలకు నివేదన హారతి, వేద పారాయణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 5గంటలకు పల్లకిసేవ, 6గంటలకు సహస్ర దీపోత్సవసేవ, వేదస్వస్తి, 8గంటలకు మహా మంగళహారతి, మహా మంత్ర పుష్పం వంటి పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదాన వితరణ గావించారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని రాత్రి 9గంటలకు ఆలయ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరారెడ్డి : ఆదివారం శ్రీ చౌడేశ్వరిదేవి జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి ఆలయానికి చేరుకోగానే వేదమంత్రోచ్చరణలతో ఆలయ అర్చకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కామేశ్వరమ్మతోపాటు ఆలయ సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి చీరసారె సమర్పించారు. అమ్మవారి జన్మదినం సందర్భంగా ఆలయ ఆవరణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా బీసీ ఇందిరారెడ్డి సూచనల మేరకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది , స్థానిక నాయకులు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షడ్రక్ వర్థంతి వేడుకలు

- ఉచిత మెడికల్ క్యాంప్

**కర్నూలు రూరల్,ఆగస్టు 4,ప్రభాతవార్త**

ప్రజా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ షడ్రక్ 4వ వర్థంతి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. షడ్రక్ వర్థంతి సందర్భంగా గ్రామంలో అమీలియో ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ షడ్రక్ ప్రజా ఉద్యమ నేత అని ఇల్లు లేని నిరుపేదల కోసం,భూమిలేని పేదల కోసం పోరాటాలు నిర్వహించి వేలాదిమందికి జీవనా ధారం చూపారన్నారు. జిల్లాలో కులవివక్షకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపారన్నారు. షడ్రక్ వర్థంతి సందర్భంగా అమీలియో ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో




200మంది పరీక్షలు చేయించుకు న్నారన్నారు. గ్రామ డివైఎఫ్ఐ యువజన సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, రైతుసంఘం ప్రజాసంఘాల నాయకులు అబ్దుల్లా, ఇస్మాయిల్, వెంకటయ్య, లోకన్న, చిన్నబడేసాహెబ్, ప్రకాష్,కిషన్,అంజి,చాణిక్య,రాము,మనోహర్,శివ,గోవర్ధన్,హరిబాబు,రాజేష్,ప్రకాష్,విశ్వ వేణు తదితరులు పాల్గొన్నారు.